అంతవరకు నిర్మలంగా వున్న ఆకాశం, మేఘావృతమైంది. మెల్లగా చల్లగా వీ సున్న గాలి తీవ్రమై చెట్లనీ, చెమల్నీ వూపేస్తోంది. ఉరుములు మెరుపులు వర్షాగమనాన్ని తెలియజేస్తున్నాయి.

కిటికీ వారగా, వాలు కుర్చీలో కూర్చున్న విమల, యివేమీ పట్టించుకొనే, పరిస్థితిలో లేదు ! ఆమె మనస్సంతా విషాదంతో నిండిపోయింది. భావ వీచికలు మనసును వూపేస్తున్నాయి. ఆమె సూన్య దృక్కులకు ఎదురుగా వున్న బొగడమ్రాను అడ్డు నిల్చింది. గాలి విసురికి కొమ్మలు, అల్లాడిపోతూ వూగిపోతున్నాయి, అలసిపోతున్నాయి. భూమాత నుద్దేసించి "అమ్మా ! మమ్మల్ని నీలో నన్ను కలుపుకో ! ఈ వూపు భరించరానిదిగా వుంది" అన్నట్లు బొగడ కొమ్మలు భూమి వైపు చేతులు చాపి అర్థిస్తున్నట్లు వూగిపోతున్నాయి.

"ఆడబ్రతుకు కంటె అడవిలో మ్రానునయం" అంటారు. ఏం నయం ? దానికీ ఎన్నో ఆపదలు ! ఎవరన్నారలా? ఎందు కన్నారిలా ? ఏమో ! కాని ఆ మాటలో ఎంతో నిజంవుండివుండాలి. కాకపోతే? విమలకి దుఃఖం ముంచుకొచ్చింది. కళ్ళనుంచి టపటపమని ఒకటీ రెండుగా కన్నీటిచుక్కలు ఒళ్ళో ఉన్న పుస్తకం మీద పడ్డాయి. ఆ తరువాత కళ్ళమ్మట

# పతివ్రతా బంధం

ఆదిమధ్యం రమణమ్మ



...మ్మది నెమ్మదిగా
...ల్లా దూసు
...భూమాతను
...క్రమంగా ధారగా
...కా లు వ లు కడు

...ఎగ్గుతో మొగ్గయి
...నవవసంతంలా,
...మంచిగంధంలా తన
...పక్క తండ్రి !!
...పి. ప్యాసయిందండీ.
...వచ్చు. వంట
...కపోయినా అప్పుడు
...నేర్పిందండి."
...తండ్రికేసి చూసింది.
...కేత చెప్పక్కరలేదు"
...ఆ త ని ప్ర క్క న
...నవ్వునాఅమ్మాయీ!'

...మ తలవూపడం,
...మధరించడం ఒకేసారి

...చ్చాడు. తనని మెచ్చాడు.
...పేచీలేకుండా కుదిరి
...వైభవంగా జ రి గి

...ము ఆనందపుటా
...యాను. సంతోషపు
...చేసాను. చిలకా గోరిం
...అది నిజమే! అద్దం
...ఆ నిజం నిలిచింది
...యింది. ఆనందం
...తామిద్దరూ

భార్యాభర్తలు! అంతే? అర్థం శత్రువు అని కాదుకదా!

పేదరికమొక చేతుతెస్తే, డబ్బు మరొక చేతుని తెస్తుంది కాబోలు!

ఒకరోజు ఒక నైట్ క్లబ్ కి వెడదాం సిద్దంగా వుండు అన్నారు. ఒదులు గావాలు జడ వేసుకుని మల్లెల మాల తల్లోతురిమి తెల్లజరీ చీర ధరించింది. తనని చూసి "ఛా! యిదేం వేషం? మార్చెయి" అన్నారు


"ఎలా మార్చాలి?" అంది తను అమాయికంగా సరదాగా తనని గదిలోకిలాక్కుపోయారు. అద్దం ముందు నించో బెట్టి తన జడ విప్పేసి, పైపైన దువ్వి పిన్నులతో పెదముడి నెత్తిమీద చుట్టారు, నగలన్నీ తీసేసి పెదవులకీ, బుగ్గలకీ, కనురెప్పలకీ, రకరకాల రంగులు పులిమారు లేత నీలం రంగు నైలెక్స్ శారీ తెచ్చి యిచ్చారు.

ఆయన మనసు అర్థం చేసుకొని ముసిముసిగా నవ్వుతూ, ఆయనకి నచ్చిన రీతిలో ముస్తాబైంది తను.

"ముసిముసిగా నవ్వుతున్నదిప్పుడు. అక్కడ నవ్వగలగాలి"

చూస్తారుగా నా కా గుండె దిటం లేకపోలేదు" అంది తను.

కాని, కాని, అక్కడ అంతా అర్ధనగ్నంగా, తెచ్చిపెట్టుకున్న, నవ్వులతో, పగటి వేషాల్లాంటి ముస్తాబులతో, ఆడామగా భేదం లేకుండా రాసుకు తిరగడం; ఆ తరువాత ఏవేవో తిన్నారు, ఏవేవో త్రాగారు, తాను మాత్రం మామూలు డ్రింకు తెప్పించుకు త్రాగింది. భర్త తనని పరిశీలిస్తునే వున్నాడు. తాను ధీమాగా




వున్నట్లు సరుకు కూర్చుంటూనూవుంది. కాని తనమనసు చెదిరిపోయింది. అసలు గుండే ముక్కలైపోయిన్నట్లు అనిపించింది - వాసూ వాళ్ళతో త్రాగి, వాళ్ళతో డ్యాన్స్ చేస్తూంటే.

దడదడా కొట్టుకొనే గుండెలతో తాను ఆ వికారాలన్నీ కొంత కొంత, చూస్తూ కొంత భయంతోక ళ్ళువాలుస్తు గడిపింది. సినిమాల్లో అయితే యిలాంటివి తేలిగ్గా చూసెయ్యవచ్చు. కాని నిజజీవితంలో ఏదో భయం తనని ఆకులా అల్లాడించే సింది.

ఎప్పుడో కలలో నడిచినట్లు నడిచి, తామిద్దరూ కార్లో యింటికొచ్చి పడ్డారు. వంట మనిషి ఏదో అనబోతే, ఏవో సుక్కున్నాడు వాసు. చేయిపుచ్చుకుని పైకి లాక్కుపోయాడు.

తను సోఫాలో తెలబోయి చూస్తూ కూర్చుండి పోయింది. వంట మనిషి వేడి వేడి పాలు రెండు కప్పుల్లో తెచ్చి టేబిల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు. రెండు కప్పుల పాలూ తనే త్రాగేసింది. కాస్త తెలివి తెచ్చుకుని వాసు జోళ్ళువిప్పి, తను బట్టలు మార్చుకుని లైటార్పి తన మంచం మీద ముసుగుతన్ని పడుకుంది. ఎంత అలసటగా వున్నా, ఓ పట్టాన్న నిద్ర పట్టలేదు.

తెల్లవారింది. రాత్రి జరిగింది నిజమా అనితాను ఆశ్చర్యపోతుంటే, "ఏంటోయి! కొంపలు మునిగినట్లు బాధపడకు" ఏదో ఓసారి అలా నలుగురితో కలియక తప్పదు-సిల్లీ-" చిన్నగా తన బుగ్గల మీద చిటిక వేసి, నవ్వేదాకా ఒప్పుకో లేదు.

ఆ తరువాత ఎప్పుడూ తనని అక్క-డికి రమ్మని బలవంతం చెయ్యలేదు.

క్రమంగా తామిద్దరూ తిరగడం తగ్గిపోయింది. ఆయనకి క్లబ్ అలవాటు ఎక్కువయింది. "ఎవరికివారే యమునా తీరే."

"ఏమిటండీ ఇదంతా" అంది అందరి ఆడాళ్ళలాగే. "నేను నిన్ను అక్కడికి రమ్మని బలవంతం చెయ్యడంలేదుగా" అనేవారు తనేదో వృద్దరిస్తున్నట్టు। "ఏమీ తోచడం లేదండీ।" అంటే, "నీ ఇష్టం నీ కెక్కడికి వెళ్ళాలని వుంటే అక్కడికి వెళ్ళు. నిన్ను ఏమైనా అంటే అడుగు" అనేవారు. ఇలా లాభం లేదనీ ముఖాముఖీనే ఘర్షణపడితే అదీ ప్రయోజనంలేకపోయింది. మరింక తాను ఏం చెయ్యాలి. ఎందులో అయినా దిగి ఆత్మహత్య. చేసుకోవాలా? ఛా అలాంటి పిరికిపని ఎప్పుడూ చేయకూడదు. యుగ యుగాలనుంచి, ఆడదాని అలవాటు ఏడుస్తూ కర్రిగిసిరై పోవాలా? హారతి కర్పూరంలా హరించుకుపోవాలా? ఛీ। ఛీ। అలాంటి వేమీ కాకూడదు.

ఆలోచనలలో విమల బైట వానకురిసి వెలిసినట్లె గాని, తన చెంపలు కన్నీటితో తడిసినట్లు గాని, కన్నీళ్ళు కార్చికార్చి కళ్ళు తడారిపోయినట్లుగాని, గుర్తించలేదు. ఆలోచనలనుంచి తేరుకొని ఘాట్లాలు చూసేసరికి అంతా చీకటిగా అయోమయంగా వుంది- నౌకర్లూ వంట మనిషీ లోపల వరండాలో కబుర్లలో వున్నట్లున్నారు. ముందుహాల్లో వున్నా తను, లైట్ వేసుకునే స్థితిలో లేదని వాళ్ళ కేంతెలుసు? నెమ్మదిగా లేచి లైటు వేసింది. మళ్ళా వచ్చి కుర్చీలో వాలింది.

గుమ్మంముందున్న మాలతీ పందిర్ని నుంచి మధుర వాసనలు వస్తున్నాయి గాలికి. సన్నగా కదులుతున్న సన్నజాజి తీగలనుంచి చిన్నగా చినుకులు జారుతున్నాయి.

నౌకర్లు ఒక్కొక్కరేసెలవుతీసుకొని నెమ్మదిగా జారుకున్నారు. వంటవాడు "భోజనానికి వస్తారా అమ్మా" అన్న మాటకి ఉలిక్కి పడింది విమల.

"నువ్వు తినేయి। నాకు ఆకలిగాలేదు. అయ్యగారు వచ్చాక ఇద్దరం వడ్డించుకు తింటాంలే" అంది.

విమల సుహృద్భావానికి చేతులు జోడించి లోపలికి వెళ్ళిపోయాడు వంట మనిషి.

వెనకగా అతన్నిచూస్తూ అనుకుంది విమల "పీడగాని అయ్యగారి సంగతి అందర్కీ అందించడు కదా। వద్దు అని తను నోరువిప్పి చెబితే ఎంత అసహ్యంగా వుంటుంది? పోనీ, చెప్పుకోనీ" నిట్టూర్చింది విమల.

గేటు తెరవబడటం, కారు చప్పుడు, మెట్లమీద బూట్లచప్పుడు, ఇన్ని వినిపించినా, కుర్చీలోంచి లేవలేకపోయింది. భర్త ఏ స్థితిలో వస్తున్నారో చూడాలనివున్నా, కాళ్ళు నీరసంగా వ్రేలాడిపోయాయి, నిల్చబెట్టలేకపోయింది.

భర్త రానేవచ్చాడు హుషారుగాభుజం మీద చరిచి చేయి పట్టుకొని అమాంతంగా విమల్ని లేవదీసాడు. "ఏంటోయి ఎంత వెచ్చగా వుందీ రాత్రి చల్లగా చుక్కేసుకోవాలి. ఒంటరిగా ఈ వెన్నెల్లో ఎం బాగుంది నీకు? చలి చల్లి చల్లి, వెచ్చని -

గి(- ఈలవేసుకుంటూ పాడుకుంటూ భుజంమీద చేయివేసి, మేడ మీదకు ఈడ్చుకుపోయాడు విమల్ని.

"అవును రోజులా మరీ మత్తుగాలేదు హుషారుగా వున్నాడు. తను ఈ రోజు నిస్సత్తవగా వుంది. భర్త ఆసరామీద పైకి రాగలిగింది. కాని రోజూ భర్త తన ఆసరామీద పైకి రావాలి; తనదీ చాలక పోతే కాపలావాడో, వంటవాడో సాయం రావాలి.

పైకివచ్చాక గదిలో సోఫాలో తనని జార్చి. బట్టలు మార్చి బాత్‌రూంలో స్నానంచేసి వచ్చాడు. తెల్లని మల్లెపువ్వు ల్లాంటి బట్టలు ధరించి అద్దంలో చూచుకుంటూ, తల దువ్వుకుంటూంటే ఒక్కసారి ఆ ముఖాన్ని చేతుల్లోకి తీసుకొని ముద్దాడాలని పించింది. కాని ఆ అందాలు ఇప్పుడు చెయ్యి దాటిపోయాయి. అందుకే చేతులు ముడిచిపెట్టుకుని చిత్రంగా చూస్తు వుండి పోయింది

"విమలా! నాకు ఆకలిగాలేదు, కడుపు నిండా పట్టించేశాను. నువ్వు భోజనం చేసిరా"

విమల కదలలేదు మెదలలేదు. ఏ జవాబు యియలేదు. వాసు చేతులు కట్టుకొని పచారు చేస్తూ "యిండియన్స్ అన్నా, యిండియా ప్రతి వ్రతలన్నా, బోర్‌కొట్టేస్తుంది నాకు. భర్తల్ని ఊపిరాడకుండా బంధించాలనుకుంటారు. ఇంకా యిపుడు నయం. పూర్వం చచ్చాక కూడా వెంట బడేవారట! ఛట్!..

ఆ ధోరణి అలాగే సాగిపోతున్నా ఆ పై మాటలు విమలకి వినిపించలేదు. ఆ మాటలు ఆమె గుండెల్ని చీల్చి చెండాడాయి. ఆమె మనస్సు వేడెక్కి కరిగి, ఆలోచనా ప్రవాహమైంది.

తెప్పరిల్లి తెలివితెచ్చుకొని చూసే సరికి, భర్త ఎదురుగా వున్న మంచం మీద పడుకుని నిద్రబోతున్నాడు. పల్చని దుస్తుల్లో శరీరం చలికి కొద్దిగా కంపిస్తోంది, లేచి నెమ్మదిగా కాశ్మీరు శాలువా కప్పింది. ఇండియా పతివ్రతలు! మనసు చిన్నగా మూలిగి నిట్టూర్చింది. పెదవులు చిన్నగా నవ్వుకున్నాయి. అతని ప్రక్క ఒరిగితే నిద్రాభంగమవుతుందని వేరే మంచంమీద మేను వాల్చింది.

* * *

ఉదయం ఏడు దాటింది. వంటవాడు ఎందుచేతనో లేవలేదు. తొందరగా వంటింట్లోకి ప్రవేశించి వేడి వేడి పెసరట్లు తయారు చేయడంలో లీన మయింది విమల. మరికాసేపటికి వాసు, విమలని వెతుక్కుంటూ వంటింట్లోకి ప్రవేశించాడు. "ఏమిటి, దేవిగారు ప్రొద్దుటే

---

ప్రభాతం పసితనానికి సంకేతం. మధ్యాహ్నం యవ్వనానికి చిహ్నం. సంధ్యారాగ ముదిమికి ప్రతీక. నిశి తరుణం మనిషి మరణం. పవలు రేలు మనుజుని జీవన దశ.

టి. గౌరీశంకర్

---

వంటలో లీనమయ్యారు?"

"దేవర వారికి వేడి వేడి పెసరట్లు తినిపిద్దామని"

ఏమైనా నీ చేతి వంట మహారుచ నుకో" అన్నాడు పీటవాల్చుకొని కూర్చుంటూ.

పక పకా విరగబడి నవ్వింది విమల.

"ఎందుకలా నవ్వుతున్నావ్ విమల? అన్నాడు విస్తుబోతూ."

"ఎందుకా? రాత్రి మీరు మత్తులో, పతివ్రతల్ని తెగతిట్టి పోసారు. అది గుర్తు వచ్చింది" అంది పెసరట్ల ప్లేటు అందిస్తూ.

వాసు ముఖం క్షణం చిన్నబోయింది. మరో క్షణంలో ఆలోచనలు ముసురుకు న్నాయి. కుంచించుకుపోయినమనస్సుతో అన్నాడు. "మత్తులోనే కాదు తెలివిలో అయినా పతివ్రతలంటే విసుగే నాకు విమలా! వాళ్లు స్వేచ్ఛగా వుండరు. పైగా భర్తల్నికట్టిపడేద్దామనుకుంటారు!"

దెబ్బతిన్నటుచూచింది విమల. పొయ్యి మీద పెనంలా అయిపోయింది ఆమె మనసు. ఇంకేం మాట్లాడాలి ఆ పరిస్థితిలోవున్న మనిషితో? ప్రేమతో ఎన్నో పెసరట్లు తినిపించాలనుకుంది. తినాలని వాసూ అనుకున్నాడు. అతను తినలేక పోయాడు. "నువ్వుతిని కాఫీ పైకిపట్రా విమలా" అని చర చరా పైకి వెళ్ళిపోయాడు.

'తను ఎంత సంబరంగా వంటింట్లో ప్రవేశించింది, ఎంత చక్కని అపురూప సన్నివేశం! ఎలా మారిపోయింది?ఛ!తను ఏమీ చెప్పలేదా? చెయ్యలేదా? దుఃఖం కట్టలు తెంచుకుంది. కళ్లు తుడుచుకుం టుంటే వంటవాడు హడావిడిగా వచ్చాడు. "వొంట్లో బాగోలేక లేవలేకపోయానమ్మ గారూ మన్నించాలి" అంటూ.

'ఛీ, ఏడవడానికి కూడా సావకాశం లేదు' "పరవాలేదోయి! మనిషయాక ఏవైన పొరబాట్లు వస్తాయి. ఫలహారం అయిపోయింది. కాఫీ పట్రాపైకి"అనేసి పైకి దారితీసింది.

"వెళ్ళాలి తప్పదు. భర్త సమక్షం లోకి వెళ్ళాలి, తమ మధ్య ఎంతో అగా ధము! మనసు విప్పి మాట్లాడుకొనే యోగంలేదు. అలామాట్లాడినా ఆమాటలు తిరిగి తననే దెబ్బతీస్తున్నాయి. తననే ఆలోచింప చేస్తున్నాయి తనదే తప్పని సూచిస్తున్నాయి. ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళుండా లంటాడు తన భర్త, అయితే దాంపత్యం యొక్క ధర్మమేమిటి? అర్థ మేమిటి?

కాఫీ త్రాగి, కాసేపు పేపరు చూసి డ్రస్ చేసుకొని ఆఫీసుకు వెళ్ళిపోయాడు వాసు; తను మిగిలిపోయింది. "తనకి ఏ పనీలేదు. కల్పించుకోవాలి, కల్పించు కున్న శాంతి లేదు సుఖంలేదు, తను - ఏం చెయ్యాలి? తను స్వేచ్ఛగా హాయిగా ఎందుకు వుండలేకపోతూంది? అసలు స్త్రీ జాతికెందుకు ఇన్ని దుఃఖాలు? మీద విరు చుకు పడుతున్నాయి? అసలు స్త్రీని శత్రు వుగా ఎందుకు భావిస్తున్నాడు పురుషుడు. ఎందుకు శత్రువు అవుతున్నాడు? తను పుట్టి పెరిగిన పరిసరాలనుంచి పూవులా తుంచి, తన జీవితాన్ని అతని పాదాల ముందు వుంచుతున్నందుకా! అతన్ని కాదని ఆనందించలేక పోతున్నందుకా?

ఎందుకు? ఎందుకు? ఎందుకు స్త్రీ తనని గుర్తించని పురుషునికి ఆత్మార్పణ చేసుకుంటుంది ఆవేదన చెందుతుంది? తన సమస్యకి పరిష్కారంలేదా?" తల పగిలిపోతుంది విమలకి.

అకస్మాత్తుగా మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. వెంటనే ఆ నిర్ణయానికి వచ్చేసింది విమల.

* * *

ఆ మరునాడు వంటమనిషి చేతులోంచి సీసాలు అందుకొంటూంటే విమలచేతులు ఒణికాయి. అతని చేతులూ ఒణకడం గమనించింది. అతనిమీదపడి బావురుమని ఏడవాలనిపించింది. తమాయించుకుని ముంధుకు రెండడుగులువేసింది. వెనకనుంచి "అమ్మా" అన్న పిలుపు కాదది బాధతోకూడిన అరుపు. రెండడుగులు వెనక్కివేసింది, ఏమిటన్నట్లు ప్రశ్నార్ధకంగాచూసింది. అతను ఏమీ చెప్పలేకపోయాడు. దుఃఖం ఇద్దరిలోనూ ముంచుకొస్తుంది. వెంటనే స్పృహతెచ్చుకుంది. తను యజమాని అతను వంటవాడు. "ఎవరికీ తెలియడానికి వీలులేదు" ఆజ్ఞాపించి వచ్చేసింది.

* * *

ఒకనాడు అర్ధరాత్రి దాటింది. వాసుకు మతువదిలి చుట్టూచూశాడు క్లబ్ లో వోమూల సన్నగా సంగీతం జోలపాడుతున్నట్లువుంది. కాళీసీసాలూ, గ్లాస్‌లూ అక్కడక్కడ పేకాటా – పేలాపనా – చుట్టూతిరిగిన చూపులు ఎదురుగా ఆశ్చర్యంతో ఆగిపోయాయి తన మిత్రుడు శేఖర్ ఓ ప్రక్కకి సోఫాలో ఒరిగిపోయివున్నాడు. అతనిమీద ఒరిగిన విమల తన విమలేనా!?

చటుక్కున లేచాడు. వాటిని సమీపించాడు. శరీరం మత్తు పూర్తిగా వదుల్చుకుంది. విమల మత్తులో వుంది; జబ్బపట్టుకు గుంజాడు. శరీరం వేడెక్కిపోయింది. కళ్ళల్లోంచి నిప్పురవ్వలూ, ముక్కులోంచి సెగలూ వస్తున్నాయి వాసుకి.

విమలని ఎంత గుంజి లేపినా ప్రయోజనం లేకపోయింది. రెండు చేతులతో అమాంతం లేవనెత్తి కారులో తెచ్చిపడేశాడు. ఇల్లు చేరినా విమలకి తెలివి రాలేదు. చేతులమీదే పైకి తెచ్చి, అంత ఎత్తునుంచి మంచం మీద పడేశాడు. అయినా మత్తు వదలలేదు విమలకి. కాని అటూ ఇటూ కొంత కదిలింది.

తిట్టాలనీ, అవసరమైతే కొట్టాలనీ కాచుకు కూర్చున్నాడు సోఫాలో వాసు.

విమలకి తెల్లగా తెల్లవారినా తెలివి రాలేదు, వాసుకు నిద్ర రాలేదు.

తెల్లవారిన గంటకి, విమల ఒళ్ళు విరుచుకుంటూ నిద్ర లేచింది. ఎదురుగా వాసుని చూసి, చిన్నగా నవ్వింది.

"ఏమిటా నవ్వు?" అన్నాడు చిరాగ్గా.

"ఎందుకలా కోపంగా వున్నారు?"

"రాత్రి ఎక్కడికి వెళ్ళావ్?"

"మీరు వెళ్ళే చోటుకే!"

"ఎవర్నడిగి వెళ్ళావ్?"

"ఎవర్నడగాలి? నీ ఇష్టం వచ్చిన చోటుకు వెళ్ళమని మీరేగా అన్నారు?"

"సిగ్గులేదూ? అలా పరాయి మగవాడిమీద వాలిపోవడానికి?"

"అక్కడ సిగ్గును పాటించడం ఎలా




కుదురుతుందండీ? అయినా. తన, పరాయి, అన్న భావం పతివ్రతలకిగాని నాకెందుకూ? పతివ్రతలంటే అసహ్యమన్నారుగా। పాతివ్రత్యాన్నయినా వదిలేస్తాను గాని మీ అసహ్యాన్ని భరించలేను."

వాసు, తమాయించుకున్నాడు. కోపాన్ని తగ్గించుకున్నాడు. "నన్నర్థం చేసుకో విమలా!" అన్నాడు మెత్తని స్వరంతో.

"ఊఁ చెప్పండి"

"నువ్వక్కడికి వెళ్ళడంమానెయ్యాలి"

"మీరు మానగలరా?"

"నేను, నువ్వు ఒక్కటేనా?"

"అవును ఒకటికాదు. కాని దాంపత్య ధర్మానికి ఇరువురం సమానులమే। మీరు మానితేనే నేను మానడం"

"అంతేనా?"

అంతే?"

మరిక అక్కడ నిలవకుండా లేచి క్రిందకు దిగి వెళ్ళిపోయింది.

వాసు విమలకోసం, అతికష్టంమీద అక్కడికి వెళ్ళడం మానుకున్నాడు. సాయంకాలాలు సాధారణంగా ఇంట్లోనే గడుపుతున్నాడు, బైటకివెళ్ళినా విమలతోనే

ఆలోచిస్తూ నూతిమీదకు వాలి వున్న గులాబి కొమ్మవంచి పూవునుత్రుంచాడు, చెయిజారి నూతిలో పడి నీళ్ళపై తేలుతోందిపూవు. దిగులుగా దాన్ని చూస్తూ వుండిపోయాడు.

ఇంతలో విమల అక్కడికి వచ్చింది. "ఏమిటండీ నూతిలోకి చూస్తున్నారు?

"పూవు నీళ్ళల్లో పడింది విమలా. ఆ నీటినుంచి దాన్ని పైకి ఎలా తీయడం?"

"ఏముంది వెరీ సింపుల్" చేదగిలక నుంచి తీసేసి–పూవును నేర్పుగా విమల తీస్తుంటే–వాసుకు ఉపాయంరానేవచ్చింది.

"విమల పూవును జాగ్రత్తగా పైకి తీసింది.

"ముడి చుట్టుకొని దాన్ని పెట్టుకురా భోజనం చేదాం" అన్నాడు.

విమల మేడమీద కివెళ్ళింది.